

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తుంచుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 118 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 30 - 10 - 2022 ) పేజీలు : 9

## మంగళగిరి పార్టీ కార్యాలయంలో విశాఖ నేతల ఆత్మీయ సమావేశం



**న్యూస్ ( జనస్వరం )** : విశాఖ అక్రమ కేసుల్లో జైలు పాలై.. గౌరవ హైకోర్టు ఇచ్చిన బెయిలుతో విడుదలైన తొమ్మిది మంది జనసేన నాయకులను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఆత్మీయంగా సత్కరించారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశాఖ పార్టీ నేతలు.. వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.పవన్ కళ్యాణ్ గారిని కోన తాతారావు, సుందరపు విజయ్ కుమార్, సందీప్ పంచకర్ల, పీవీఎస్ఎన్ రాజు, పీతల మూర్తి యాదవ్, కొల్లూరు రూప, రాయపురెడ్డి కృష్ణ, శ్రీనివాస పట్నాయక్, చిట్టిబిల్లి శ్రీను విశాఖ జనసేన నేతలు కలిశారు.

## ప్రజాస్వామ్యం మానవాళికి ఓ వరం



**న్యూస్ ( జనస్వరం )** : 'ప్రజాస్వామ్యంలో మనమంతా భాగం. అంతా ఒక్కటైతేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. నాకు నచ్చని వాళ్లు ఉండకూడదు.. బతక్కూడదు అంటే కుదరదు. మానవాళికి దక్కిన గొప్ప వరం ప్రజాస్వామ్యం. ఆ విలువలను మనం కాపాడుకోవాలి. ఇది మా భూమి.. మా నేల. మేం ప్రజాస్వామ్యం నమ్ముకున్నాం ఇక్కడే ఉంటాం అని పోరాడి చెబుదాం' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, నిర్బంధాలకు వెరవబోమన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం మారాలంటే ప్రజాస్వామ్య పంథాలో సమష్టిగా చేసే బలమైన పోరాటాలే సరైన మార్గం అన్నారు. రౌడీలు రాజ్యమేలకూడదన్నదే జనసేన లక్ష్యమని చెప్పారు. విశాఖ అక్రమ కేసుల్లో జైలు పాలై.. గౌరవ హైకోర్టు ఇచ్చిన బెయిలుతో విడుదలైన తొమ్మిది మంది జనసేన నాయకులు, వారి కుటుంబ సభ్యులతో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. కోన తాతారావు, సుందరపు విజయ్ కుమార్, సందీప్ పంచకర్ల, పీవీఎస్ఎన్ రాజు, పీతల మూర్తి యాదవ్, కొల్లూరు రూప, రాయపురెడ్డి కృష్ణ, శ్రీనివాస పట్నాయక్, చిట్టిబిల్లి శ్రీనులను పవన్ కళ్యాణ్ గారు సత్కరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ " నా పిల్లలకు మంచి చదువు ఇవ్వగలను.. డబ్బులు ఇవ్వగలను.. మంచి ఇల్లు, బట్టలు, ( **మిగతా 3 పేజీలో** )

బలివే గ్రామంలో తమ్మిలేరు మీద బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి 4

అసత్యాలతో అలజడులు సృష్టించాలన్నదే వైసీపీ కుట 5

బీసీలను నిలువునా మోసం చేసిన జగన్ ప్రభుత్వం 8

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి 9

## భారతీయులు గర్వించదగిన విజయం



అంతరిక్షంలో అద్భుతాన్ని ఆవిష్కరించి, 36 ఉపగ్రహాలను ఒకేసారి నింగిలోకి పంపి చారిత్రాత్మక విజయం సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానంటూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విజయంతో అంతరిక్ష పరిశోధనలలో అగ్ర రాజ్యాల సరసన భారతదేశాన్ని నిలుపుతున్న శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వానికి, ఇస్రోలోని శాస్త్రవేత్తలకు, సాంకేతిక నిపుణులకు నా తరపున, జనసేన పార్టీ తరపున శుభాభినందనలు తెలుపుతున్నాను. వాణిజ్యపరమైన ఉపగ్రహాలను నింగిలోకి పంపుతూ అంతరిక్ష వాణిజ్య రంగాన మన దేశం బలమైన పోటీదారు కావడం భారతీయులందరికీ గర్వకారణం. చంద్రయాన్ - 3 కి ఇస్రో సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ విజయం మన శాస్త్రవేత్తలలో ఎంతో మనోధైర్యాన్ని నింపుతుందని భావిస్తున్నాను. ఇటువంటి విజయాలు మరెన్నో మన శాస్త్రవేత్తలు సాధించాలని అంతరిక్ష పరిశోధనలో భారతదేశం మరిన్ని శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నానని పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

## టెక్కలి జనసేన కార్యాలయంపై వైసీపీ దాడి అప్రజాస్వామికం : నాదెండ్ల మనోహర్



న్యూస్ ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీకి చెందిన రౌడీ మూకలు దాడికి పాల్పడిన విధానం చూస్తే ఆ పార్టీ నేతల దౌర్జన్యాలు అర్థమవుతాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు ఎంత మాత్రం హర్షణీయం కాదు. ఎమ్మెల్సీ శ్రీ దువ్వాడ శ్రీనివాస్ అనుచరులు ఈ దాడికి పాల్పడినట్టు మా పార్టీ నాయకులు తెలియచేశారు. వైసీపీ నాయకులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ ఉన్నారంటే వారి అధినాయకుడు మద్దతు ఉందనే భావించాలి. ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదు. దాడికి పాల్పడిన వారిపై పోలీసు ఉన్నతాధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## అనంతపురం టవర్ క్లాక్ వద్ద జగన్ దిష్టి బొమ్మను తగులపెట్టిన జనసేన నాయకులు



**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా... విశాఖపట్నంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి పైన, జనసేన నాయకులు పైన జరిగిన దాడులకు వ్యతిరేకంగా అనంతపురం నియోజకవర్గంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, అనంతపురం లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, మెరుగు శ్రీనివాస్ , మేదర వెంకటేశ్వర్లు, పాలగిరి చరణ్ తేజ్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్దానంపై రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవి అన్నీ ఉత్తుత్తి మాటలే!

## ఎడిటోరియల్

- కిడ్నీ రోగుల దయనీయ స్థితి
- 11 మండలాల్లో 35,000 మంది వ్యాధిగ్రస్తులు
- 4500 మంది మృతి చెందినా పట్టించుకోని వైనం
- కనీస చేయూత సైతం కరవు
- వైకాపా హామీలన్నీ నీటిమూటలే
- తల్లడిల్లుతున్న వేలాది కుటుంబాలు
- చీమ కుట్టినట్టయినా లేని జగన్ ప్రభుత్వం
- పరిశోధనలకు సైతం సహకరించని వైనం

అది ఆంధ్రప్రదేశ్‌లో ఓ ప్రాంతానికి మాత్రమే చెందిన సమస్య కాదు... అంతర్జాతీయ సమాజాన్ని సైతం కలవరపరుస్తున్న దయనీయ పరిస్థితి! అది కేవలం కొన్ని మండలాలలో కనిపించే దుస్థితి మాత్రమే కాదు... ప్రపంచ పరిశోధకులకు కూడా పరిష్కారం దొరకని చిక్కు ప్రశ్న! అవడానికి కిడ్నీల వైఫల్యంతో తలెత్తుతున్న రోగమే... కానీ... అంతుపట్టని కారణాలతో ప్రపంచానికే అదొక సవాలు! అదే... పరిశోధకుల వాడుకలో "ఉద్దానం నెఫ్రోపతి"! వైద్య పరిభాషలో "క్రానిక్ కిడ్నీ డిసీజ్"పేరేదైతేనేం... అంతుపట్టని విధంగా ఒకే ప్రాంతంలో వ్యాపిస్తున్న ఈ రోగం వల్ల ఇప్పటి వరకు 35,000 మంది వ్యాధిగ్రస్తులుగా మారారు. కుటుంబాలకు కుటుంబాలు ఈ వ్యాధి బారిన పడి ఉపాధి కోల్పోయి అణగారిపోతున్నారు. ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఈ వ్యాధి గురించిన వివరాలను తెలుసుకోడానికి ముందు కొన్ని అంశాలు ప్రస్తావించుకోవాలి.

దీనిపై అంతర్జాతీయంగా ఎన్నో పరిశోధనలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి.

- ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం దీనిపై కలవరం వెలిబుచ్చుతోంది.

- ఎన్నో సంస్థల తరఫు నుంచి పరిశీలక బృందాలు ఈ ప్రాంతానికి వచ్చి కారణాలు తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నాయి.

అయితే వీటన్నింటికన్నా ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం మరోటి ఉంది...అదేంటంటే... ఇంత జరుగుతున్నా జగన్ ప్రభుత్వం స్పందన మాత్రం అంతంతమాత్రం! ఆర్భాటమైన ప్రకటనలే తప్ప ఆచరణలో జరుగుతున్నది శూన్యం! హామీలే తప్ప బాధితులకు ఒరుగుతున్న ప్రయోజనం హీనాతిహీనం!! కారణం... నిర్లక్ష్యం! ప్రజల బాధలు పట్టని బాధ్యతారాహిత్యం!!!

### * ఏమిటీ ఉద్దానం? ఏమిటీ సమస్య?

ఎటు చూసినా కొబ్బరి తోటలతో, జీడిమామిడి చెట్లతో, పనస, మామిడి సాగుతో, పంటపొలాలతో ఆహ్లాదకరమైన ఆకుపచ్చని వాతావరణంతో... మరో వైపు నాగావళి, వంశధార, మహేంద్ర తనయ నదుల గలగలలతో ఆకట్టుకునే ప్రాంతమే... ఉద్దానం.

"ఉద్దానం" అంటే... ఉద్యానవనమని అర్థం. ఆ పేరుకు తగినట్టుగానే కనిపించే ఈ ప్రాంతంలో నివసించే ప్రజలను నిశితంగా పరిశీలిస్తే మాత్రం... ఆహ్లాదానికి బదులు ఆవేదనే ఎక్కువగా కనిపిస్తుంది. ఎవరి మొహం చూసినా ఏదో తెలియని దిగులు. ఏ ఇంట్లో చూసినా ఏమిటో అర్థం కాని దైన్యం. అందుకు కారణం ఆ ప్రాంతంలో అత్యధికులు అంతుపట్టని విధంగా కిడ్నీ వ్యాధికి గురవడమే. "అల్లా సికాకులం సివర వజ్రపు కొత్తూరు కాడ నుంచి ఇచ్చాపురం దాకా జనాలు సచ్చిపోతున్నారు. రోగులుగా మారిపోతన్నారు. ఎవురెవురో వత్తన్నారు. ఏటేటో అడుగుతన్నారు. కానీ ఓలూ సరైన కారణం సెప్పలేకపోతన్నారు... ఏంటో"




అంటూ చెబుతుంటారు ఆ ప్రాంతానికి చెందిన అమాయకపు పల్లెటూరి జనం. అధికారులు, వైద్యులు, పరిశోధకులు, పరిశీలకులు, విదేశీయులు... ఇలా ఎందరెందరో అక్కడికి వచ్చి అందరినీ ప్రశ్నించి, వివరాలు రాసుకుని వెళుతుండడం అక్కడి ప్రజలకు అలవాటైపోయింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉండే శ్రీకాకుళం జిల్లా సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్చాపురం, వజ్రపుకొత్తూరు, పలాస, మందస తదితర 11 మండలాలను కలిపి 'ఉద్దానం' అని వ్యవహరిస్తారు. ఈ ప్రాంతం జనాభాలో అత్యధికులు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారనే విషయం తొలిసారిగా 1990లో గుర్తించారు. అలా 2015 కల్లా 35,000 మంది రోగులున్నట్టు బయటపడింది. దాదాపు 4500 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలోనే ఈ వ్యాధి ఎందుకు వ్యాప్తి చెందుతోందో ఇప్పటి వరకు ఎవరూ కనిపెట్టలేకపోయారు. ఈ సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ, "కారణాలు అతి తక్కువ తెలిసిన సమస్య ఇది. వైద్య ఆరోగ్య పరిశోధకులు మరింత దృష్టి పెట్టాల్సిన విషయం ఇది" అంటూ వ్యాఖ్యానించింది. దీనిపై అంతర్జాతీయంగా చర్చ జరిగింది. చైనాలోని హాంగ్‌కాంగ్‌లో 2013లో జరిగిన "ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ నెఫ్రాలజీ" సదస్సులో దీని గురించి చర్చించి, దీనికి "ఉద్దానం నెఫ్రోపతి" అనే పేరు పెట్టారు. అప్పటి నుంచీ ఇది ఉద్దానం సమస్యగా మారిపోయింది. ఇప్పటివరకు ఎందరో దీనిపై పరిశోధనలు చేశారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి, హార్వర్డ్ యూనివర్శిటీ, కింగ్ జార్జి హాస్పిటల్, ఆంధ్రా యూనివర్శిటీ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ లాంటి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతానికి వచ్చి పరిశోధనలు, పరిశీలనలు జరిపారు. ఉద్దానం ప్రజల ఆహారపు అలవాట్లు, వాళ్లు పొలాల్లో వాడుతున్న ఎరువులు, రసాయనాలు, అక్కడి వారు తాగుతున్న నీటి వనరులు, ధూమపానం మద్యపానం లాంటి అలవాట్లు, తరచు వాడే మందులు ఇలా ఎన్నో కోణాల్లో ఇప్పటికీ పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఈ ప్రాంతంలోనే ఎందుకు కిడ్నీ వ్యాధులు విజృంభిస్తున్నాయనే విషయానికి సరైన కారణం మాత్రం ఇంతవరకు చెప్పలేకపోయారు.

### * నిర్లక్ష్యమే అసలు సమస్య

అంతర్జాతీయ సమాజాన్ని సైతం కలవరపరుస్తున్న ఇంతటి సామాజిక సమస్యపై వైకాపా ప్రభుత్వం ఏం చేసింది? ఏం చేస్తోంది?? అని తరచి చూసుకుంటే... చేసింది శూన్యమనే చెప్పుకోవాలి. అందుకు ఉదాహరణేంటో చూద్దాం... సరిగ్గా మూడున్నరేళ్ల క్రితం ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిన సందర్భంగా... "కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల ప్రయోజనం కోసం ప్రతి ప్రాథమిక వైద్య కేంద్రంలోనూ డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ప్రాథమిక స్థాయిలో మందులు వినియోగించే ప్రతి బాధితుడికి నెలకు రూ.10,000 వంతున పింఛన్ ఇస్తాం" అంటూ హామీలు గుప్పించారు. ఆ తర్వాత ఆయన ముఖ్యమంత్రిగా అధికారం అందుకుని మూడున్నరేళ్లు అయింది. మరి ఆయన మాటలు నిజమయ్యాయా? అనేది పరిశీలిస్తే చాలు అసలు బండారం బయటపడుతుంది. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్ని డయాలసిస్ కేంద్రాలున్నాయో, ఇప్పుడూ అవే ఉన్నాయి. అంటే... జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పీహెచ్‌సీలోనూ డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న హామీ గాలికి ఎగిరిపోయినట్టే. కేవలం ఒక్క మందస మండలం హరిపురంలో మాత్రమే ఒకటి పెట్టారు. గతంలో ఇక్కడి రోగుల కోసం దాదాపు 27 రకాల మందులను ఉచితంగా అందించేవారు. ఇప్పుడు అవి సక్రమంగా అందడం లేదు. మందుల పంపిణీ కోసం గతంలో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు జరిపేవారు. ప్రస్తుతం రెండేళ్లుగా ఈ కేటాయింపులు నిలిపివేయడంతో రోగులకు మందులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఇక పింఛన్ల సంగతి చూద్దాం. ప్రభుత్వ పరంగా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 114 గ్రామాల్లోనే 19,502 మంది కిడ్నీ రోగులున్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కానీ కేవలం 787 మందికే పింఛను అందుతోందంటే, మాటలకీ చేతలకీ ఎంత వ్యత్యాసముందో ఇట్టే అర్థమవుతుంది. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు సైతం వేలల్లో ఉండగా, పింఛన్ మాత్రం చాలా కొద్ది మందికి మాత్రమే అందిస్తున్నారంటే ఎంత మొక్కుబడిగా ప్రభుత్వం వ్యవహరిస్తోందో వేరే చెప్పనక్కరలేదు. కిడ్నీ రోగులకు తరచు వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పని సరి. అందుకోసం నెఫ్రాలజీ నిపుణులైన వైద్యులు అవసరం. కానీ ఈ ప్రాంతంలో వీరి కొరత వేధిస్తోంది. ఇక 19 ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలకు అవసరమైన 23 ఎనలైజర్లలో కేవలం ఆరు మాత్రమే పనిచేస్తున్న దుస్థితి. కానీ ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడు లేక రోగులు నానా పాట్లూ పడుతున్నారు. అందుబాటులో వైద్య పరీక్షా కేంద్రాలు, చికిత్స సదుపాయాలు లేకపోవడంతో గ్రామాల నుంచి ఆ సౌకర్యాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లాలంటే రోగులకు వేలకు వేలు ఖర్చవుతోంది. ఎలాగోలా ఆయా కేంద్రాలకు వెళ్లినా మందుల పంపిణీ లేకపోవడం, ఇంజెక్షన్లు బయట కొనుక్కోవలసి రావడంతో మరిన్ని వ్యయప్రయాసలకు రోగులు గురవుతున్నారు. ఇక పరిశోధన బృందాలకు సైతం వైకాపా ప్రభుత్వం నుంచి లభిస్తున్న సహకారం రిక్తహస్తమే. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పరిశోధనలను అర్ధంతరంగా ఆపివేయాల్సిన వస్తోంది. ప్రపంచం దృష్టిని సైతం ఆకట్టుకుని కలవరపెడుతున్న ఈ సామాజిక సమస్యపై వైకాపా ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చూపిస్తోందనే ఆరోపణలు రోగుల నుంచే కాదు సర్వేసర్వత్రా వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టయినా లేదు.

### * చిత్తశుద్ధి ఉంటే...

ప్రజల బాధ పట్ల బాధ్యత ఉంటే అధికారం లేకపోయినా ఎంతో చేయవచ్చని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిరూపించిన విషయాన్ని ఉద్దానంలోని రోగులు ఇప్పటికీ చెప్పుకుంటారు. ఎందుకంటే ఇక్కడి సమస్య గురించి పెద్ద ఎత్తున చర్చ జరగడానికి, రోగులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి ప్రభుత్వం కార్యాచరణకు పూనుకోడానికి ఆయనే ఒక విధంగా కారణమయ్యారు. ఎలాగంటే... 2017లో ఈ ప్రాంతంలో పర్యటించిన పవన్ కల్యాణ్ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దృష్టికి ఉద్దానం సమస్యను ప్రస్ఫుటంగా తీసుకువచ్చారు. ఆ తర్వాత ఆరు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటవడంతో ఎంతో మంది రోగులకు ఊరట కలిగింది. హార్వర్డ్ నుంచి ప్రత్యేకమైన వైద్య పరిశోధన బృందాన్ని ఉద్దానం తీసుకురాగలగడంతో పాటు, వారితో కలిసి అప్పటి ముఖ్యమంత్రిని కలిసి సమస్య తీవ్రతను సరైన పంథాలో ఆవిష్కరించగలిగారు.

### * ప్రభుత్వం ఏమి చేయవచ్చు?

ప్రగల్భాలే తప్ప పని చేయని వైకాపా ప్రభుత్వం నిజంగా ఉద్దానం ప్రజలకు మేలు చేయదల్చుకుంటే ఎన్నో విధాలుగా ఆదుకోవచ్చు.

- సాధ్యమైనన్ని డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
- ప్రతి మండలంలో వైద్యపరీక్షలు, చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలి.
- ఉన్న ఊరి నుంచి వైద్య కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా రోగులందరికీ ఉచిత బస్ పాస్‌లు అందించాలి.
- రోగులకు సక్రమంగా మందులు అందించే చర్యలు చేపట్టాలి.
- పింఛను పథకాన్ని విస్తరించాలి.
- పరిశోధనలు మరింత ఊపందుకునేలా నిధులు కేటాయించాలి.
- జల కాలుష్యం వల్ల రోగం ప్రబల కుండా రక్షిత మంచి నీటి సరఫరా చేయాలి.
- పొలాల్లో రసాయనాల వినియోగాన్ని తగ్గించి రైతులను సేంద్రీయ సాగు విధానాలకు అలవాటు చేయాలి.
- ఉద్దానం ప్రాంతంలో పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాటు చేయాలి.

ఇలా ఎన్నో రకాలుగా ఉద్దానం ప్రజలను ఆదుకోవచ్చు. కానీ మొద్దు నిద్రపోతున్న వైకాపా ప్రభుత్వం వీటిలో ఏ ఒక్కటీ సరిగా అమలు చేయడం లేదన్నది కఠోర వాస్తవం. అందుకు కారణం ఒక్కటే... ఉద్దానంలో ఉన్నది కిడ్నీ సమస్య! వైకాపా ప్రభుత్వానికి ఉన్నది బ్రెయిన్ సమస్య!!

( Source : janasenaparty Astra App )

## మొదటి పేజీ తరువాయి

వారికి కావల్సిన సౌకర్యాలు ఇచ్చే అవకాశం నాకుంది. కానీ వారు బతికేందుకు మంచి సమాజాన్ని తీసుకురావాలంటే నేనేం చేయాలి అన్న ఆలోచనే నన్ను రాజకీయాల వైపు నడిపించింది. ఈ రోజు నా కుటుంబం అంటే జనసేన సమూహమంతా. ఈ ప్రజలందరూ నా వాళ్ళే అనుకుంటా. సమూహంగా ఉండే సమాజంలో కేవలం నా ఒక్కడి వల్లనే అద్భుతాలు జరిగిపోతాయి అంటే నమ్మను. మంచి ఆలోచనలతో కూడిన బలమైన సమూహం తయారు చేసేందుకే జనసేన పార్టీని వేదికగా నిర్మించాను. నెల్లూరులో చదువుకుంటున్నప్పుడు చట్టం ఒకరికే ఎందుకు బలంగా పనిచేస్తుంది అన్న ఆలోచనల నుంచి పుట్టిన నా పయనం ఈనాడు ఒక బలమైన ఆలోచనల సమూహాన్ని తయారుచేసింది.

*** ప్రశ్నిస్తే కేసులుపెడతారా?**

రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు ఇచ్చింది. మరి ఎందుకు అధికారంలో ఉన్నవారు రౌడీలు మాదిరి ప్రవర్తిస్తున్నారు..? వారికి రాజ్యాంగం వర్తించదా? కనీసం సంస్కారం పాటించే సంప్రదాయం కూడా ఈ రాష్ట్రంలో లేదు. నమస్కారం పెడితే ప్రతి నమస్కారానికి బదులుగా ఏం మాట్లాడతారో అన్న భయం ఉంది. ఇది ఒక్కడికే కాదు. మొత్తం రాష్ట్ర ప్రజల్లో ఉండడం బాధాకరం. గట్టిగా మాట్లాడితే ఏ ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తారో, ఏదైనా ప్రశ్నిస్తే ఎక్కడ కేసులు పెడతారో, గట్టిగా విమర్శిస్తే రాత్రికి రాత్రి ఇంకేం చేస్తారని రాష్ట్ర ప్రజలంతా భయపడుతున్నారు.

*** ఆ తల్లి వేదన బలంగా తాకింది**

ఎన్నికల అనంతరం ఇదే కార్యాలయంలో కూర్చున్న నన్ను ఓ తల్లి వచ్చి కలిసింది. స్కూలుకు వెళ్లిన తన 14 ఏళ్ల కూతుర్ని అత్యాచారం చేసి చంపేశారని, కనీసం ఇప్పటివరకు పట్టించుకున్న వ్యవస్థ లేదని ఆమె చెప్పడం దానికి సంబంధించి అన్ని వివరాలు బయట పెట్టడం నన్ను బలంగా కదిలించింది. ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లిన బిడ్డకు తగిన రక్షణ లేనప్పుడు, మనమేం చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నప్పుడు వచ్చే ఒక కోపం మాటల్లో చెప్పలేనిది. ఈ వ్యవస్థల పరిస్థితి చూసి నాలో నేను ఎన్నోసార్లు దహించుకుపోయాను. పోరాటమే మార్గంగా భావించాను. సమాజంలో మన దృష్టికి రాని ఇలాంటి ఎన్నో దురాగతాలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. దీని మీద కేసులకు వెరవకుండా పోరాడడం నేర్చుకోవాలి. మనిషికి మనిషి మాత్రమే సహాయం చేయగలడు. మనమంతా కలిసి పోరాడితే మనల్ని అడ్డుకునే వారు ఎవరు ఉండరు. జనసేన నాయకుల్లో పోరాట పటిమ చూస్తే ముచ్చటగా ఉంది. నన్ను నాకు దగ్గరగా ఉన్నవారు నమ్మకపోవచ్చేమో , ఎక్కడో ఉండి నా కోసం ఎంతో నిబద్ధతగా పనిచేసే నన్ను నమ్మే జన సైనికులు, జనసేన కుటుంబం ఉండడం నాకు గొప్ప బలం. అన్యాయం జరిగినపుడు అంతా సంఘటితంగా పోరాడుదాం. మీకు ఎల్లవేళలా తోడుగా నేను ఉంటా. ఒక ఉన్నతమైన లక్ష్యం కోసం సముపార్జించే జ్ఞానం మనల్ని కుదరుగా ఉండనీయదు. సమాజం కోసం ఏదైనా ఉన్నతమైన పనిచేసే వరకు అది మనల్ని నడిపిస్తుంది.



*** జనవాణి అంటే అధికార పార్టీకి వణుకు**

జనవాణి కార్యక్రమంలో వేల సమస్యలు మన ముందుకు వచ్చాయి. ఈ ప్రభుత్వం చేస్తున్న దురాగతాలు బయటకు వచ్చాయి. ఒక దళిత యువకుడుని అరెస్టు చేశారు.. నిబంధనల ప్రకారం వ్యవహరించాలి. కానీ అతనికి శిరోమండనం చేయించే అధికారం ఈ పాలనా వ్యవస్థకు ఎక్కడిది..? ఓ సైనికుడు దేశానికి కాపలా కాస్తే రాష్ట్రంలో మాత్రం అతడి భూమిని మింగేశారు. ఇలాంటి ఎన్నో సమస్యలు... దివ్యాంగుల సమస్యలు మన దృష్టికి వచ్చాయి. ఎందరో బాధితులు మనల్ని కలిసి వారి వేదనను పంచుకున్నారు. జనవాణి కార్యక్రమం అంటే అధికార పార్టీకి వెన్నులో వణుకు మొదలైంది. దీని కోసమే విశాఖపట్నంలో ఆ కార్యక్రమాన్ని కచ్చితంగా అడ్డుకోవాలని చేసిన పన్నాగమే ఈ నెల 15 వ తేదీన చోటు చేసుకొంది. ఒక ఐపీఎస్ స్థాయి అధికారి నా వాహనం మీదకు వచ్చి పదేపదే రెచ్చగొట్టాలని చూసినా, ఎంతో సహనంతో ఉన్నా. ఒక సమూహం మొత్తం కదులుతున్నప్పుడు భావోద్వేగాలు నిండి ఉంటాయి. ఆ సమయంలో నేను ఏ విధంగా స్పందించినా పెద్ద విషయం అయ్యేది. ప్రభుత్వం అదే కోరుకుంది. కానీ మనం సహనంతో ఉన్నాం.

*** జైల్ భరో చేద్దాం అనుకున్నాం**

అన్యాయంగా కేసుల్లో ఇరికించిన నాయకులు బయటకు రాకుంటే పార్టీ తరఫున జైల్ భరో చేయాలని భావించాం. ఎలాంటి నేరం చేయకున్నా నాయకులను ఇళ్లలోకి వెళ్లి మరీ పోలీసులు అన్యాయంగా అరెస్టు చేశారు. బస చేసిన నోవాటెల్ హోటల్ లోకి వచ్చి మరీ దౌర్జన్యం చేశారు. న్యాయవ్యవస్థపై పార్టీకి ఉన్న నమ్మకం మనల్ని గెలిపించింది. కచ్చితంగా అక్రమంగా పెట్టిన కేసులు నుంచి కూడా బయటకు వస్తాం. ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలిచిన రాష్ట్రంలోని జన సైనికులు అందరికీ అలాగే జైలుకు వెళ్లిన నాయకుల కుటుంబ సభ్యులకు మనస్ఫూర్తిగా అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వారు మనో ధైర్యంతో ఉండటం అభినందనీయం" అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

*** పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం మన అదృష్టం : నాదెండ్ల మనోహర్ గారు**

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "విశాఖలో జనసేన నాయకుల అక్రమ అరెస్టులు ప్రపంచం మొత్తం చూసింది. పార్టీ నాయకుల అరెస్టు విషయం తెలిసిన దగ్గర నుంచి రాత్రి మొత్తం పవన్ కళ్యాణ్ గారు జరిగిన పరిణామాలపై ప్రతిక్షణం వాకబు చేస్తూనే ఉన్నారు. అరెస్టు అయిన వారిని స్టేషన్లు మారుస్తున్నారన్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఎవరు ఏ స్టేషన్ లో ఉన్నారన్న విషయం పార్టీ నాయకుల సాయంతో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నారు. అరెస్టు అయిన 9 మందిలో ఒక మహిళ కూడా ఉందని తెలిసి ఆవేదనకు లోనయ్యారు. పార్టీలో ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యులుగా భావించే కళ్యాణ్ గారి లాంటి నాయకుడు దొరకడం మనందరి అదృష్టం. అరెస్టు అయిన 9 మందిని వీలయినంత త్వరగా బయటకు తీసుకువచ్చేందుకు ఆయన నిరంతరం న్యాయ నిపుణులతో మాట్లాడారు. పార్టీ న్యాయ విభాగంతో పాటు హైకోర్టు లాయర్లనూ సంప్రదించారు. యుద్ధప్రాతిపదికన బెయిల్ వచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు. అరెస్టు అయిన వారి కుటుంబ సభ్యుల ఆవేదన ఎలా ఉంటుందో మాకు తెలుసు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరినీ పవన్ కళ్యాణ్ గారు గాని, మేము గాని సొంత కుటుంబ సభ్యుల్లానే భావిస్తాం. మీరు కూడా ఏ దశలోనూ కేసులకు భయపడకుండా పార్టీ కోసం ధైర్యంగా నిలబడడం చూసి గర్వంగా అనిపించింద"ని అన్నారు.

*** మీరిచ్చిన ఓదార్పు, ధైర్యం మర్చిపోలేం**

అంతకు ముందు అరెస్టు అయ్యి జైలుకి వెళ్లిన 9 మందితో పాటు వారి కుటుంబ సభ్యులు అక్రమ కేసుల కారణంగా తాము ఎదుర్కొన్న పరిస్థితులను పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 'విశాఖ పర్యటనను అడ్డుకోవడం ద్వారా అలజడి సృష్టించి విశాఖను అగ్నిగుండంగా మార్చాలని కుట్ర పన్నారు. అధికార పక్షం ఎంతగా ఇబ్బందిపెట్టినా మీరు చూపిన సహనం చాలా గొప్పది. మేము జైలుకి వెళ్లడం వల్ల అక్కడ ఉన్న సమస్యలు కూడా తెలిశాయి. 1200 మందికి మాత్రమే అవకాశం ఉన్న జైల్లో 1800 మందిని ఇరికించారు. ఖైదీలు సైతం వైసీపీకి ఓట్లు వేసినందుకు పశ్చాత్తాప పడుతున్నారు. పోలీసులు మా మీద పగబట్టిన విధంగా - బెల్టులతో కొట్టడం, గుంజీలు తీయించడం లాంటి చర్యలతో వేధించారు. మీరిచ్చిన జైల్ భరో పిలుపుతో మీరు ఎక్కడ పరామర్శకు వస్తారోనని పోలీసులు వణికిపోయారు. మేము జైల్లో ఉన్న సమయంలో మా కుటుంబ సభ్యులకు మీరిచ్చిన ఓదార్పు, ధైర్యం, పార్టీ నాయకులు, జనసైనికులు చూపిన ప్రేమ జీవితకాలం గుర్తుంటుంది' అంటూ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాలోస్వరం

### మహిళా కమీషన్ కర్తవ్యాలేంటి ???

జాతీయ మహిళా కమిషన్ అనేది భారత ప్రభుత్వ పరిధిలోని చట్టబద్ధమైన సంస్థ. మహిళలకు సంబంధించిన, వారిని ప్రభావితం చేసే విషయాలపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వటానికి ఏర్పాటైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. 1990 జాతీయ మహిళా కమిషన్ చట్టంలో ఉన్న ముఖ్య అంశాలను ఆధారం చేసుకుని భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం 31 జనవరి 1992 న ప్రారంభించారు. మహిళా కమిషన్ యొక్క లక్ష్యం దేశంలోని సమస్యలపై స్పందించటానికి జాతీయ మహిళా కమిషన్, రాష్ట్రాల పరిధిలో రాష్ట్ర స్థాయి మహిళా కమిషన్లు మహిళల హక్కుల గురించి ప్రాతినిధ్యం వహించడం వారి సమస్యలపై స్పందించి వారి గళం వినిపించటం ముఖ్య బాధ్యత. ప్రచారాలలో వరకట్నం, రాజకీయాలు, మతం, ఉద్యోగాలలో మహిళలకు సమాన హక్కులు, మహిళలను శ్రమ దోపిడీకి గురి చేయడం, మహిళలపై పోలీసుల వేధింపులపైనా, మహిళల సంక్షేమం కోసం పని చేయాలి.

జాతీయ మహిళా కమిషన్ లో కానీ రాష్ట్ర స్థాయి మహిళా కమిషన్ లో ఐదుగురు సభ్యులు ఉంటారు. ఒకరు ఛైర్మన్, ఒక కార్యదర్శి ఉంటారు. మహిళ కమిషన్ లో పదవులు నిర్వహించే ఛైర్ పర్సన్, సభ్యులకు మహిళా సమస్యలపై, న్యాయ స్థానానికి, కార్మిక సామర్థ్య నిర్వహణలో కానీ, మహిళా సాధికారికతపై కానీ పూర్తిగా అవగాహన ఉండాలి. కమిషన్ లో ఉండే ఐదుగురులో ఒకరు షెడ్యూల్డ్ కులాలకు, మరొకరు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు తప్పనిసరిగా ఉండాలి. కేంద్రం పరిధిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం పరిధిలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు 3 సంవత్సరాల పదవీ కాలం వుండే విధంగా ఈ కమిషన్ సభ్యులను నియమిస్తారు. రాజ్యాంగ పరంగా మహిళా సంక్షేమ సంబంధిత అంశాలను సమీక్షించి, చేయవలసిన సవరణను సూచించడం. మహిళల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు, మహిళల అభివృద్ధికి సంబంధించిన చట్టాలు అమలుకాని సందర్భంలో మహిళా సమస్యలు పరిష్కరించే ప్రయత్నంలో ఈ కమిషన్ తనంత తానుగా (సుమోటో) జోక్యం చేసుకుని కేసును స్వీకరించి పరిష్కరిస్తుంది. మహిళల సాంఘిక ఆర్థిక అభివృద్ధికి చేయాల్సిన ప్రణాళికలకు సంబంధించి సలహాలిస్తుంది.

మహిళా లోక్ అదాలత్ లు నిర్వహించి బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయడం. వరకట్న నిషేధ చట్టం. వివాహ, ఆస్తి తగాదాల కేసులను పరిష్కరించడం. సెమినార్లు, వర్క్ షాప్ లను నిర్వహించి మహిళా సమస్యల పట్ల సమాజంలో అవగాహన కల్పించడం. రాజ్యాంగం, స్త్రీ సంబంధిత చట్టాల ప్రకారం మహిళలకు హామీ ఇచ్చిన నిబంధనలు, రక్షణకు సంబంధించిన ప్రతి విషయంలో కమిషన్ పర్యవేక్షించాలి. రాష్ట్రంలోని ఏజెన్సీ మహిళలపై రక్షణ చర్యలను, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో విఫలమైతే సంబంధిత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి. రాష్ట్రంలోని మహిళలకు న్యాయం చేయడంలో ఏదైనా చట్టం విఫలమైతే సవరణల కోసం సిఫార్సులు చేయడం. మహిళా ఖైదీలు ఉన్న ఏదైనా ప్రాంగణాన్ని, జైలును, రిమాండ్ హోమ్ ను, ఏదైనా కేసును తనిఖీ చేయడం, అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం. రాష్ట్రంలో అఘాయిత్యాలు మరియు వివక్షకు గురైన మహిళలకు కౌన్సెలింగ్ అందించటం, వారికి సహాయపడటం చేయాలి.

మహిళలకు ఎదుర్కొనే ప్రతి సమస్యలను పరిష్కరించటంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి అధ్యయనం చేస్తుంది. మహిళా హక్కులను పరిరక్షణ, సమానత్వం, సమ న్యాయం కోసం పని చేయాలి. సంక్షేమం అనే పదానికి దూరంగా ఉన్న ఏజెన్సీ మహిళల దుస్థితిని ప్రభుత్వ దృష్టికి తేవటంలో కమిషన్ మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మహిళలకు సంబంధించిన హక్కుల పరిరక్షణ, సంక్షేమం ముఖ్య ధ్యేయంగా పని చేయాలి. సంబంధిత చట్టాలన ఉల్లంఘించిన జరిగినప్పుడు, అవకాశాల తిరస్కరణ, మహిళలకు హక్కులను కాలరాసినప్పుడు జోక్యం చేసుకొని ద్వారా సంబంధిత సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయాలి. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలి. మహిళా ఆధారిత చట్టానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కమిషన్ పని చేయాల్సిన మహిళా కమిషన్ పదవులు కట్టబెట్టిన ప్రభుత్వానికి కొమ్ము కాయడం శోచనీయం.

# ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పవన్ సభను వైసీపీ అడ్డుకుంది



**శృంగవరపుకోట ( జనస్వరం )** : నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో వబ్బిన సత్యనారాయణ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దాష్టికాలను అడ్డుకోవాల్సిన పారా మిలట్రీ పోలీసు సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేదని ధ్వజమెత్తారు. నిస్వార్ధ నాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్ గారి అరెస్ట్ కు రంగం సిద్ధం చేయడం నిజంగా వైసీపీ అధికార మదంతో చేస్తున్న పని అన్నారు. వైజాగ్ సంఘటన ఎంత తారాస్థాయికి చేరుకుందో ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనించాలి. ప్రజాసమస్యలపై గళం విప్పడానికి పవన్ కళ్యాణ్ గారు విశాఖపట్నం చేరుకున్న విషయం ఘనస్వాగతంతో ప్రజలు బ్రహ్మరథం పట్టిన విషయం కళ్ళతో చూసిన వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక జనవాణి కార్యక్రమం నిర్వహించకుండా అడ్డంకులు సృష్టించడానికి జనసేన పార్టీ నాయకులను జనసైనికులు అర్ధరాత్రి అరెస్ట్ లే ఈ వైసీపీ నిరంకుసత్వపాలన నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పెడబల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**పుట్టపర్తి ( జనస్వరం )** : పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పుట్టపర్తి మండలంలోని మేజర్ పంచాయితీ అయినటువంటి పెడబల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తలారి పెద్దన్న రెండు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో 1. జనసేన పార్టీని పార్టీ యొక్క సిద్ధాంతాలను మరియు 2024 లో వచ్చే సార్వత్రిక ఎలక్షన్ల కోసం జనసేన పార్టీ యొక్క మేనిఫెస్టోలోని కొన్ని కొన్ని అంశాలను పవన్ కళ్యాణ్ గారు ప్రకటించినటువంటి షణ్ముఖ వ్యూహంలోని అంశాలను ప్రతి గడపగడపకు వెళ్లి వివరించాలని తెలియజేయడం జరిగింది. 2. త్వరలో రాబోయే క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త మరియు ప్రతి అభిమానికి ఈ సభ్యత్వం వల్ల జరిగే ఉపయోగాలను వివరించి ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివరించడం జరిగింది. పై రెండు తీర్మానాలను ప్రతి ఒక్క కార్యకర్త ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల అధ్యక్షుడు తలారి పెద్దన్న, పుట్టపర్తి జనసేన నాయకులు గడ్డం వెంకటేష్ నాయక్, శ్యాంసుందర్, రవి నాయక్, రమణ, కృష్ణ, మురళి, శ్రీకాంత్ నాయక్, పరమేష్ నాయక్, బాబు నాయక్ శ్యాంసుందర్ నాయక్, పృథ్వి, సుహేల్ తదితరులు పాల్గొన్నారు.

## కెళ్ల గ్రామం పంచాయతిలో జెండా ఆవిష్కరణ



**విజయనగరం ( జనస్వరం )** : గుర్ల మండలం కెళ్ల గ్రామం పంచాయతిలో జెండా ఆవిష్కరణ కెళ్ల గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్క శ్రీనువాసు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ నాయకుల ఆగడాలు, దాష్టీకాలు ఎక్కువ అయ్యాయని, వారిని గద్దె దింపే రోజులు దగ్గర ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేశ్, బోడ సింగి రామకృష్ణ, సంతోష్ కుమార్, దాంతులూరి రామేశ్ రాజు, గోళ్లబాబు, తీగల శంకర్, నాయుడు, సూరి నాయుడు, శ్రీను, లక్ష్మునాయుడు, రాజు,రాము నాయుడు తదితర జనసైనికులు, నాయుకులు పాల్గొన్నారు.

## ఉట్చూరు పంచాయతీలో రోసనూరు సోమశేఖర్ ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం



**సూళ్లూరుపేట ( జనస్వరం )** : నియోజకవర్గం దొరవారి సత్రం మండలంలోని ఉట్చూరు పంచాయతీలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ పాల్గొన్నారు. సుమారు 400 కుటుంబాలను సందర్శించారు. స్థానిక జనసైనికుల ఆధ్వర్యంలో ప్రతి కుటుంబాన్ని కలుస్తూ , స్థానిక సమస్యలన్నీ ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటూ పాలనలో మార్పు తీసుకురావాలి కోరారు. జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్_కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొరవారి సత్రం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి, అనిల్, గోపి, దొరబాబు, శివాజీ, లీలా మోహన్, సాయి, అల్లూరయ్య మరియు స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక భరోసా



**పెందుర్తి ( జనస్వరం )** : నియోజకవర్గం, 88 వార్డ్, నరవ గ్రామంలో జనసేన పార్టీ కుటుంబ సభ్యుడైన పట్నాల శివకి వారం రోజుల క్రితం అనారోగ్యం బారిన పడటం వలన వారి కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేసి సుమారు 1 లక్ష 50 వేల రూపాయలు అప్పుచేసి చికిత్స చేయించడం జరిగింది. జరిగిన విషయాన్ని స్థానిక జనసేన పార్టీ నాయకులు దృష్టికి రాగానే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో వారి కుటుంబాన్ని పరామర్శించి మీకు ఎల్లవేళలా నరవ జనసేన పార్టీ కుటుంబం అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. 25 వేల రూపాయలు ఆర్థిక భరోసా కూడా ఇవ్వడం జరిగింది. మీకు భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న మీకు మేము అండగా ఉంటాం మీ సమస్యను మా దృష్టికి తీసుకుని రండి అని ధైర్యం ఇవ్వడంని జనసేన నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక భరోసా నరవ జనసేన పార్టీ కుటుంబ సభ్యులు అందరి సహకారంతో జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## దామలచెరువు పంచాయతీలో ఘనంగా జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం




**చంద్రగిరి ( జనస్వరం )** : నియోజకవర్గం, పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం చంద్రగిరి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ దామలచెరువు పంచాయతీలో జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభించడం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తుందని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.

## బలివే గ్రామంలో తమ్మిలేరు మీద బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి



**నూజివీడు, (జనస్వరం)** : ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలో ముసునూరు మండల పరిధిలోని బలివే గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి తమ్మిలేరు నది మీద ప్రయాణికులకు, ఇతర ప్రాంతాల నుండి బలివే రామస్వామి వారి క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఇబ్బందులు గురికావడం, అలానే ప్రధాన రహదారికి విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని నిత్యం అదే ప్రవాహం దాటి వెళ్తున్న సందర్భంలో గతంలో గ్రామస్తులు అనేక సార్లు ఈ సమస్య గురించి అధికారులకు ప్రజా ప్రతినిధులకు అర్జీలు పెట్టిన పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇసుక మాఫియా మీద పెట్టే శ్రద్ద ప్రజల సమస్యల మీద పెట్టాలని ముసునూరు ఎంపిడివోకి నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు అధ్వర్యంలో బలివే గ్రామ యువతతో కలిసి స్థానిక నాయకులతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు చేబత్తిన విజయ్, గిరి గోపికృష్ణ, యాదల మహేంద్ర, రాము, చేకూరి అనిల్, బయ్యం సతీష్, రాజబోయిన సుబ్బు యాదవ్, కేశవ, యలబాక నరసింహ తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందించాలి



**ఇబ్రహీంపట్నం, (జనస్వరం)** : ఇటీవల కృష్ణా నది వరద ప్రవాహానికి ముప్పుకు గురైన కొటికలపూడి, దామలూరు, చిలుకూరు, మూలపాడు, కేతనకొండ గ్రామాలకు చెందిన రైతులను కలసి వారితోపాటు పంట నష్టం వాటిల్లిన పొలాలను మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టంవాటిల్లిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతలక్ష్మీ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, కొటికలపూడి గ్రామ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్, కళ్యాణ్, కొమ్మూరు వెంకటస్వామి, బాల, కొమ్మూరి హనుమంతరావు, ఎతి రాజుల ప్రవీణ్, సుజాత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా పాత శివాలయంలో తగిన ఏర్పాట్లు చేయాలి




**విజయవాడ, (జనస్వరం) :** కార్తీక మాసం సందర్భంగా పాత శివాలయంలో తగిన ఏర్పాట్లు చేయాలని విజయవాడ సిటీ వైడ్ చిరంజీవి యువసేన అధ్యక్షులు పులిచేరి రమేష్ బాబు, పాత శివాలయం మాజీ ధర్మకర్త జనసేనపార్టీ నాయకులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 37వ డివిజన్ అధ్యక్షులు రాముగుప్తాలు అన్నారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ సూచనలు మేరకు విజయవాడలో అతి పురాతనమైన దేవాలయం శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాత శివాలయం ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమవుతున్న కార్తీక్ మాసం ఉత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున దేవస్థానానికి వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కోవిడ్ కారణంగా ఈ కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండటం వల్ల ఈ సంవత్సరం పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులందరికీ సౌకర్యంగా ఉండేటటువంటి ఏర్పాట్లను చేయాలని దేవస్థానం వారిని కోరారు. అలాగే దేవస్థానంలో దర్శనం, అభిషేకం టికెట్లు రేట్లు పెంచి భక్తులకు దేవుడిని దూరం చేయొద్దని కోరారు. అలాగే దేవాలయంలో ఈఓ ఆఫీస్ పక్కన కోటిలింగాల ఉపాలయంలో ఆర్థిక స్తోమత లేనటువంటివారు ఆ దేవాలయంలో నీటితో అభిషేకం చేసుకుంటారని, వాటికి టికెట్ నిర్వహించటం సబబు కాదని పేర్కొన్నారు. కార్తీక్ మాసంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అన్నదానం నిమిత్తం మైక్ అనౌన్స్ చేస్తూ విరాళాలు సేకరిస్తున్నారని, ఆ విరాళాలతో అన్నదానం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు లేవు కానీ కార్తీక మాసంలో చివరి రోజు జరిగే అన్నసంతర్పణ కార్యక్రమానికి ప్రత్యేక దాతలు దగ్గర నుంచి వసూలు చేసి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలియజేశారు. అన్నదానం నిమిత్తం విరాళాలుగా వసూలు చేస్తున్న డబ్బును ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. విరాళా రూపంలో వసూలు చేస్తున్న డబ్బుని దేవస్థానంలో సద్వినియోగంగా వినియోగించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. దేవాలయంలో అతి పురాతనమైనటువంటి విగ్రహాలను ధ్వంసం చేసి దాతల దగ్గర విగ్రహం ధ్వంసం అయిందని, ఈ విగ్రహాన్ని మీరు ప్రతిష్టిస్తే మీ కుటుంబంలో చాలా బాగుంటాయని దాతలు నమ్మించి సుమారుగా రూ.లక్ష అయ్యే ఖర్చుకి ఐదు లక్షలు వసూలు చేస్తున్నారని, బాగున్న విగ్రహాలను డామేజ్ చేయడం ఇది కరెక్ట్ కాదని వారు తెలియజేశారు. ఇప్పటికే ఈ దేవాలయంలో అక్రమాలు జరుగుతున్నాయని భక్తుల అభిప్రాయపడుతున్నారు. అతి పురాతనమైన ఈ దేవాలయ ప్రతిష్ట పాడు చేయకూడదని కోరారు.

# జనం కోసం జనసేన కార్యక్రమం : Dr యుగంధర్ పొన్న



**కార్వేటి నగరం (జనస్వరం):** నియోజకవర్గంలో మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి Dr యుగంధర్ పొన్న మాట్లాడుతూ త్వరలో జనం కోసం జనసేన కార్యక్రమం నియోజకవర్గంలో అన్నీ మండలాల్లో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఇంటి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలే ఎజెండాగా ప్రతీ ఇంట్లో ఉన్న వారి యోగ క్షేమాలు అడిగి తెలుసు కోవడం, గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేయబోతున్నట్లు తెలియ జేశారు. గుర్తించిన వాటిని సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించి, అవసరం అయితే మహా ధర్నాలు ప్రజలకోసం చేయడానికి సిద్ధమని తెలిపారు. అంతిమ అధికారం ప్రజల చేతికి అందివ్వడమే మా ముందున్న సవాల్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని, నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, వెదురు కుప్పం మండల ప్రధాన కార్యదర్శి సతీష్, కార్వేటి నగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, గంగాధర నెల్లూరు మండలం ఉపాధ్యక్షులు శివ ఉన్నారు.

# ఓ మహాప్రభో... మా దారపర్తి పంచాయతీ గ్రామాలకు రోడ్డు వేయండి !!!



**శృంగవరపుకోట ( జనస్వరం ) :** ఓ కలెక్టర్ గారు... మా దారపర్తి పంచాయతీ పరిధిలో వున్న ఊర్లకు రోడ్డు వేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. శృంగవరపుకోట మండలంలో దారపర్తి పంచాయతీ అనుసంధాన గ్రామాల్లో నివశిస్తున్న మహిళలు మంగళవారం తమ పిల్లలను తీసుకుని కొండ దిగుతున్న సమయంలో నానా ఇబ్బందులు గురికావడం జరిగింది. రెండు చేతులతో నమస్కరిస్తూ వేడుకుంటున్నామని కోరారు. ఇప్పటికే స్థానిక నాయకులను, అధికారులను అడిగినా ఫలితం లేదన్నారు. తమ గ్రామాలకు రోడ్డు వేసి తమ కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు. రోడ్డు లేకపోవడం వలన వైద్య, విద్యా వసతులు లేకపోవడం నాన అవస్థలు పడాల్సి వస్తోందని అన్నారు. ఏళ్ళు గడచినా రోడ్డు వేయాలని కోరడం తప్ప మా మొర ఆలకించే నాథుడు లేరని జనసేన నాయకుడు వబ్బిన సత్యనారాయణ గారికి తమ ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

# నెల్లూరు సిటీలో ఒక్క కుటుంబానికి కూడా వైసీపీ ఇల్లు కట్టివ్వలేదు



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 163వ రోజున 48వ డివిజన్ వి.బి.ఎస్.కళ్యాణ మండపం ప్రాంతంలో నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ 2019లో అధికారంలోకి రాగానే 2020 ఉగాది లోపు పేదలకు ఇళ్ళు కట్టించి గృహప్రవేశం చేయిస్తామన్న సీఎం జగన్ రెడ్డి గారి పలుకులు గాలి మాటలుగా మారాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వైసీపీ ప్రభుత్వం ప్రతి రోజూ మాట తప్పుతూ, మడం తిప్పుతూ ఉందన్నారు. జగనన్న కాలనీల పేరుతో ఇళ్ళు లేని పేదలకి ఒక్కో కుటుంబానికి 6 అంకణాల స్థలాలు అంటూ బులుగు పచ్చ రంగు కాగితాలు ఇచ్చారని, నెల్లూరు సిటీలో ప్రభుత్వం ఒక్క ఇల్లు అయినా ఏ ఒక్క పేద కుటుంబానికైనా కట్టించిందా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ మోసాలను ప్రతి ఇంటికీ చెప్పే ప్రయత్నం చేస్తుంటే, ప్రజలే తమకు ఇంకా చక్కగా ఈ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతూ వివరిస్తున్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసత్యాలతో అలజడులు సృష్టించాలన్నదే వైసీపీ కుట్ర




**ఏలూరు, (జనస్వరం) :** మొన్న కోడికత్తితో పొడిపించుకోవడం దగ్గర నుంచి బాత్రూంలో బాబాయ్ వివేకానందరెడ్డిని హత్య చేసి గుండెపోటుగా చెప్పడం వరకు, వైసీపీ నాయకత్వం మొదటి నుంచి కుట్ర సిద్ధాంతాన్నే నమ్ముకుందని జనసేనపార్టీ ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. కోనసీమ అల్లర్లు, తుని రైలు దగ్ధం, ఘటనలలోనూ వైసిపి ఇదే కుతంత్రాలు, అలజడులతోనే రాజకీయం చేయాలని చూశారని రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ఏలూరు కొత్తపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ సీఎం సొంత చెల్లెలు ఢిల్లీ వేదికగా కడప ఎంపీ టికెట్ కోసం బాబాయ్ హత్య జరిగిందని చెబుతున్నారు. కోనసీమ అల్లర్లకు కారణం ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. మొదటి నుంచి కుట్రలనే నమ్ముకున్న వైసీపీ ఇప్పుడు ఇంటిలిజెన్స్ నివేదిక పేరుతో కొత్త కుట్రకు తెరలేపుతోందని, జనసైనికులకు పవన్ కళ్యాణ్ క్రమశిక్షణ నేర్పించారన్నారు. ప్రజా పోరాటాలను ఎంత సమర్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా చేయాలో నేర్పించారంతే తప్ప ప్రజాప్రతినిధులపై దాడులు చేసే ఆలోచన ఎన్నటికీ జనసైనికులకు రాదన్నారు. ఇంటిలిజెన్స్, నివేదికలు వస్తే, దాన్ని మీడియాకు ఎలా బయట పెడతారు? ఈ నాటకాలను,కుట్రలను కచ్చితంగా తిప్పికొడతామన్నారు. విశాఖలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా వీధి దీపాలు కూడా ఆర్పేసి, ఏమీ చేయాలనుకున్నారో, ఎలాంటి అలజడులు రేపి గందరగోళం చేయాలనుకున్నారో ప్రజలు గ్రహించారన్నారు. మీరే దాడులు చేయించుకొని, మీ వారితోనే గొడవలు రేపి, దాన్ని జనసేనపై నెట్టేయాలని వైసిపి చేస్తున్న ఈ కొత్త కుట్రలు జన సైనికులకు తెలియనివి కావని, నిజాయతీ, నిబద్ధతతో పనిచేసే నాయకుడి అడుగుజాడల్లో నడుస్తున్న జనసేనపార్టీ కార్యకర్తలు ఎప్పటికీ క్రమశిక్షణ తప్పరన్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులకు కేవలం బూతులు తప్ప శాఖలపై పట్టులేదని,వారి శాఖల్లో ఏ జరుగుతుందో మంత్రులకు తెలియదన్నారు. ఈ బూతులు మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే, ఆయా శాఖల్లో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు పనులు చేయరు. ప్రజల్లోకి వెళ్లరు గానీ జనసేనకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వ లేకపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి నేరచరిత అందరికీ తెలుసని, మిగిలిన వారు ఆయన బాటలోనే పయనిస్తున్నారన్నారు. జనసేనపార్టీ నాయకులు, శ్రేణులు ఎప్పటికప్పుడు జాగురూకతతో మెలిగి, అధికార పార్టీ చేస్తున్న ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని అప్పలనాయుడు సైనికులకు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర గిరిజన నాయకుడు తుమ్మి అప్పలరాజు దొర జనసేన పార్టీలోకి చేరిక



**- జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో చేరిక**

**- జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకోసమే పార్టీలో చేరానని వెల్లడి**

**విజయనగరం, (జనస్వరం)** : ఉత్తరాంధ్రా వీరమహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్ భర్త, రాష్ట్ర గిరిజన నాయకుడు, ప్రజా ఉద్యమ నాయకుడు, తుమ్మి అప్పలరాజు దొర విశాఖపట్నం ఉత్తరాంధ్రా జనసేనపార్టీ కార్యాలయంలో బుధవారం నాడు రాష్ట్ర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ సరికొత్త నూతన రాజకీయాలకు నాంది పలికిందని, పవన్ కల్యాణ్ పోరాటపటిమ ఎంతో మంది రాజకీయాలకు అతీతంగా ఆకట్టుకుందని, ఇటువంటి స్ఫూర్తితోనే, ఎన్నో ప్రజాపోరాటాలు చేసిన తుమ్మిఅప్పలరాజు దొర పార్టీలో చేరానని, ఈయన జనసేన పార్టీలో చేరడం విజయనగరం జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎంతోకృషి చేస్తుందని అన్నారు. నాయకులు తుమ్మి అప్పలరాజు దొర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనలో చేరానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, 2024లో జనసేన పార్టీ అధికారంలోకి తీసుకురాటానికి నా శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, విశాఖ కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మి రాజ్, నెల్లిమర్ల జనసేన నియోజకవర్గం నాయకులు బూర్లి విజయ్ శంకర్, దిండి రామారావు, పతివాడ అచ్చుం నాయుడు, పిన్నింటి రాజారావు, తొత్తడి సూర్యప్రకాష్, లింగం రమేష్, జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, విజయనగరం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు డోల రాజేంద్ర ప్రసాద్, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి : జనసేన నాయకులు డాక్టర్ పిల్ల శ్రీధర్




**పిఠాపురం, (జనస్వరం)** : నియోజకవర్గంలోని గొల్లప్రోలు మున్సిపాలిటీ నందు ఖాళీ బూడిదైపోయినటువంటి రెండు ఇల్లులను సందర్శించి, వారి కుటుంబాలను డాక్టర్ పిల్ల శ్రీధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బండి దొంగఅబ్బాయి, బండి బుచ్చిరాజు రెండు ఇల్లు ఖాళీ బూడిద అయిపోవదాంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు, విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్ల శ్రీధర్ సంఘటన స్థలాన్ని సందర్శించి ఆ రెండు కుటుంబాలను పరామర్శించరు6. అనంతరం ఒక్కో కుటుంబానికి నెలకు సరిపడగా 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక్కో కుటుంబానికి ఐదు నుంచి పది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిహెచ్ సతీష్, ఉమ్మడి నాగు, కర్రీ గంగాధర్, కే సాయి, వి శ్రీను, బాలాజీ, ఆర్ భార్గవ్, కె మణి, వి సతీష్, కే ప్రసాద్, ఎం నూకరాజు, మరియు జనసైనికులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణంలో సమాజానికి సేవ చేస్తున్న యువకుల్ని ఘనంగా సత్కరించిన వాసగిరి మణికంఠ




**గుంతకల్ ( జనస్వరం )** : గుంతకల్ పట్టణంలో సమాజానికి ఉపయోగపడే పలు సేవలు చేస్తున్న యువకులని అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సన్మాన సభను ఉద్దేశించి మాట్లాడుతూ నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు. జనం కోసం జీవిస్తే జనం హృదయాల్లో నిలిచిపోతావు. అనే డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి మాటలకు నిలువెత్తు నిదర్శనం మీ లాంటి యువకులు. దేశం నాకేమిచ్చింది అనుకునే ఈ కాలంలో, దేశానికి నేను ఏమి ఇవ్వగలను అని ఆలోచించి సామాజిక బాధ్యతతో, అంతులేని సేవ స్ఫూర్తితో గుంతకల్ పట్టణంలో ఎన్నో బ్లడ్ క్యాంప్స్, పలు సేవా కార్యక్రమాలు జయప్రదం చేయడంలో విశేష కృషి చేసిన మీ అందరికీ నా హేట్సాఫ్ అని అన్నారు. 'పద్మభూషణ్" మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి, జనహితం కోరే జనసేనాని పవన్ కళ్యాణ్, సేవా స్ఫూర్తితో సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుంతకల్ పట్టణంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛంద రక్తదాతలతో 143 యూనిట్లు రక్తందానం చేయించడంలో కీలక పాత్ర పోషించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవడం నిజంగా అభినందనీయం అన్నారు. మీలాంటి బాధ్యత గల యువకుల్ని ఈనాడు గౌరవంగా సత్కరించడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. మీరు ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల రఘు, డిష్ లోకేష్, సన్మాన గ్రహీతలు జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, రాష్ట్ర సాయి ధరంతేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్ గుంతకల్లు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, మేస్త్రి రామలింగ, పామయ్య, కొనగొండ్ల శివ, రమేష్ రాజ్, ఆటో రామకృష్ణ, చికెన్ మధు, అనిల్ కుమార్, రామకృష్ణ, మంజునాథ్, అమర్, ఐటిసీ శేఖర్, అల్లు రవి, ఆటో కృష్ణ, ఆటో భాష, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీం సైనిక JSP Indo – NRIs ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జూమ్ కాల్ సమావేశం

**న్యూస్ ( జనస్వరం )** : టీం సైనిక JSP Indo – NRIs ఆర్గనైజేషన్ ఫౌండర్ అమీర్ ఖాన్ (సౌదీ అరేబియా) నేతృత్వంలో , పాపోలు అప్పారావు (దుబాయ్ పారిశ్రామిక వేత్త, యూఏఈ టీం లీడర్) గారి అధ్యక్షతన జూమ్ కాల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ వీర మహిళా విభాగం వైస్ చైర్ పర్సన్ రత్నా పిల్లా, నా సేన – నా వంతు కో కన్వీనర్, సెంట్రల్ కమిటీ పార్టీ అఫైర్స్ వైస్ చైర్మెన్ కోట రుక్మిణీ (లండన్), జనసేన నాయకులు నల్లం శ్రీనివాసు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అమెరికా నుండి సాయి కృష్ణ తేజ తమ స్కాలర్షిప్ పై, తుందుర్రూ గ్రామ ఎంపీటీసీ అరేటి వాసు మెగా ఆక్వా పార్క్ ఉద్యమంలో 150 మందికి పైగా పెట్టిన కేసులు, నెల్లూరు జిల్లా రూరల్ కార్యదర్శి షేక్ షానవాజ్ కార్పొరేటర్ గా నామినేషన్ వేసిన సమయంలో జరిగిన అవకతవకలు గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. గుంటూరు జిల్లాలో వున్న రాజకీయ సమస్యలపై దార్ల మహేష్, సత్తెనపల్లి 18వ వార్డు అభ్యర్థి చింతల అరుణ కుమారి w/o వెంకట్ తమ అనుభవాలను పంచుకున్నారు. కులాలను కలుపుకు పోయే విధానంపై దళిత సత్తా నాయకుడు రెగిడి లక్ష్మణ్ , విజయవాడ నుండి వీర మహిళా నాయకురాలు నందినీ చౌదరి గ్రౌండ్ లెవల్లో కార్యకర్తలకు దిశా నిర్దేశంపై వివరించారు. బూత్ పోలింగ్ మేనేజ్మెంట్ కోసం ఒంగోలు నుండి పరుచూరి అవినాష్, కూటల లక్ష్మణ్ అనంతపురం నుండి పార్టీ శ్రేణులు ఎదుర్కుంటున్న సమస్యలపై వివరించారు. జనసేన నాయకులు, సైనికులు, వీర మహిళలు తమ అనుభవాలను, సమస్యలను ముఖ్య అతిధులతో పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీర మహిళా నాయకురాళ్లు వసంతాల ప్రభావతి, షేక్ ముంతాజ్, మొలబంటి లక్ష్మి, కాజా సుజాత, కొల్లు నరేష్, P.కల్యాణి (USA), షాహెద్ (సౌదీ అరేబియా), విజయ్ గౌడ్ (కువైట్), పవన్ కుమార్ (కర్నూల్ జిల్లా), S.సుధాకర్ (E.G.dist), నాగ మల్లేశ్వర రావు (గుంటూరు జిల్లా), అచ్యుత నాయుడు, సౌజన్య (W.G.Dist), ఉమా మహేశ్వరి (కృష్ణా జిల్లా), వీరభద్ర గ్రూప్, VK సోషల్ మీడియా, JSP మంగళగిరి టీం, టీం సైనిక గ్రూప్ మరియు తదితర జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మైలవరం మండలంలో జనసేనపార్టీ రచ్చబండ కార్యక్రమం

**మైలవరం, (జనస్వరం)** : జనసేపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో గణపవరం, కీర్తిరాయినిగూడెం, టీ.గన్నవరం, చంద్రాల గ్రామపంచాయతీలలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ గ్రామ గ్రామాన బలపడుతుందని, ప్రజలంతా ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన పార్టీకి ఓటు వేయాలని ఎదురుచూస్తున్నారని, 2024 ఎన్నికల్లో జనసేన గెలుపే లక్ష్యంగా మీరంతా మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ రోజుల్లో ఏ రాజకీయ నాయకుడు కూడా తన సొంత కష్టార్జితాన్ని డబ్బును పలు సేవా కార్యక్రమాలు ఉపయోగించటం లేదని, అలాంటిది పవన్ కళ్యాణ్ కౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు చొప్పున 30 కోట్ల రూపాయలతో మూడు వేల మంది కౌలు రైతులు తన సొంత డబ్బులు ఇస్తున్నారని, ఇలాంటి నిజాయితీగల నాయకులను ప్రజలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ జనసేనపార్టీ గ్రామస్థాయిలో బలపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు పలు సమస్యలను గాంధీ దృష్టికి తీసుకురావడం జరిగింది. జనసేనపార్టీ మీకు అండగా ఉంటుందని, సమస్యలపైన పోరాటమే జనసేన ఎజెండా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కృష్ణాజిల్లా సెక్రటరీ చింతల లక్ష్మి కుమారీ, మండల ప్రధాన కార్యదర్శి చంద్రాల మురళీకృష్ణ, మండల కార్యదర్శిలు తాళ్ల శివకృష్ణ, కూసుమంచి కిరణ్ కుమార్, స్థానికనాయకులు తోట మాధవరావు, నాగులూరి నారాయణరావు, దద్దనాల



సత్యనారాయణ, చంద్రాల వెంకటేశ్వరరావు వీరమహిళ సామల సుజాత, యతిరాజుల ప్రవీణ్, k.వెంకటస్వామి, అక్కల సత్యనారాయణ, జనసైనికులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా మధ్యలో పోతిన మహేష్..!

- వారం, పది రోజులుగా మఫ్టీలో మహేష్ చుట్టూనే ఎందుకు..?
- పోతిన మహేష్ ఎక్కడ ఏ కార్యక్రమానికి వెళ్తున్న వెంట వెళ్తున్న పోలీసులు
- కుటుంబంతో షాపింగ్ వెళ్లిన ఫాలో అయిన పోలీసులు
- ఎవరి ఆదేశాలనుసారం పోలీసులు ఈ విధానాన్ని పాటిస్తున్నారు.
- పశ్చిమలో జనసేన గెలుపుపై వణుకు మొదలైందా..?
- ఈ దుశ్చర్య దేనికి సంకేతం..?



**విజయవాడ, (జనస్వరం)** : జనసేన పార్టీ ముఖ్య నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారాల కోసం పాటుపడుతున్న జన నాయకులు. పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ తరుణంలో పోతిన మహేష్ పై వారం, పది రోజులుగా పోలీసులు నిఘా పెట్టడం.. ఆయన ఎక్కడికీ వెళ్తున్నారు.. ఏ ఏ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.. ఎవరెవరితో మాట్లాడుతున్నారు.. అనే విషయాలపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దీపావళి పండుగ నాడు పోతిన మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి షాపింగ్ కి వెళ్లగా అక్కడికి కూడా పోలీసులు వెన్నంటే వెళ్లారు. పోలీసుల చర్యకు ఎవరి ఆదేశాలు ఉన్నాయనేది తెలియాల్సిన విషయం. విజయవాడ పశ్చిమనా జనసేన గెలుపు తథ్యమని తెలిసి ఎవరి వెన్నులో వణుకు మొదలైందో మరి..?. ఇంత జరుగుతున్న అన్నిటిని ఓర్పుగా, సహనంతో అధిగమిస్తూ.. చెరగని చిరునవ్వుతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తున్నారు. ఏది ఏమైనా 2024లో బెజవాడ పశ్చిమంలో జనసేన గెలుపును ఎవరు అడ్డుకోలేరనే భావనలో ప్రజలు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు అండగా నిలుస్తాం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ ( జనస్వరం )** : నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 165వ రోజున 48వ డివిజన్ ఆనం వెంకటరెడ్డి కాలనీ ప్రాంతంలో నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చెందిన కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వారు తమ దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. తక్కువ జీతాలతో పనిచేస్తున్న తమ జీతాలను కూడా వైసీపీ ప్రభుత్వం సరైన సమయానికి వేయట్లేదని, దీంతో ప్రతి నెలా నెలసరి వాయిదాల సమయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఒప్పంద కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని, ప్రభుత్వం కనీస వేతనాల అంశంలో జీవోలు ఇచ్చి చేతులు దులుపుకుంటోందని, ఆ జీవోలు అమలు కావట్లేదని పలువురు కేతంరెడ్డి వద్ద వాపోయారు. రానున్నది పవనన్న ప్రభుత్వమే అని, తమ ప్రభుత్వంలో ప్రతి ఒక్క కార్మికునికి అండగా నిలుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ జెన్కో ఆదానికి అంకితం చేసే డ్రామాలో జాతికి అంకితం అని చెప్తున్న జగన్ రెడ్డి : చెన్నారెడ్డి మనుక్రాంత్




**నెల్లూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ గారి అధ్యక్షతన నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మీదూరు వర కుమార్ ఆధ్వర్యంలో 51 డివిజన్, కపాడిపాలెం క్రిస్టియన్ కమిటీ హాల్ నందు జనసేన పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కమిటీ సభ్యులతో స్థానిక సమస్యల వివరాల గూర్చి చర్చించారు. అనంతరం మీడియాతో చెన్నారెడ్డి మనుక్రాంత్ గారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ తరపున 51వ డివిజన్ అధ్యక్షులు వర కుమార్ గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం సంతోషమని అన్నారు. సిటీ ప్రెసిడెంట్ సుజయ్ బాబు గారి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజల బతుకు భారం జనసేన పార్టీ గడప గడపకి వెళ్లేటట్లు త్వరలో మేము గడపగడపకు స్టార్ట్ చేయబోతున్నాం. 51వ డివిజన్ బూత్ కమిటీ వేసుకోవడానికి కూడా ఈ సమీక్ష సమావేశం నిర్వహించాం. ముఖ్యంగా చూసుకుంటే నిన్న జగన్మోహన్ రెడ్డి గారి నెల్లూరు పర్యటన అట్టర్ ఫ్లాప్ అయింది అని ప్రజలందరూ అనుకుంటున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడొచ్చారు ఎప్పుడు పోయారు అనీ, అసలు దేనికి వచ్చారని కూడా ప్రశ్నిస్తున్నారు.. అసలు నిజంగా నెల్లూరు ప్రజలను జగన్మోహన్ రెడ్డి గారు ఎంత మోసం చేశారంట అంత మోసం చేశారు. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంట్ ఏపీ జెన్కో ఆదానికి అంకితం చేసే డ్రామాలో జాతికి అంకితం అని చెప్తున్నారు. ఎంతో మంది రైతుల దగ్గర వారి భూమిని వందలాది ఎకరాలు తీసుకొని మీకు (ఏపీ జెన్కోలు ఉద్యోగాలు) ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి ఇప్పుడు ఉన్న టెంపరరీ జాబులు ఇచ్చి, కనీసం వాళ్ళు 200, 250 రోజుల నుంచి దీక్ష చేస్తున్నా పట్టించుకోకుండా ఒక దౌర్జన్యంలాగా ఒక రాక్షస పాలనకు నిదర్శనం లా ఉంది నిన్న జగన్మోహన్ రెడ్డి గారు చేసిన విధానం చూస్తున్నామని అన్నారు. కనీసం జగన్మోహన్ రెడ్డి గారు వచ్చినప్పుడు దాదాపు మూడు కిలోమీటర్లు బారికేడ్లు కట్టేస్తున్నారు. అన్ని నియోజకవర్గ అన్ని మండలాల నుంచి ప్రజలను తోలుతున్నారు. ముత్తుకూరు మండలం నుంచి మాత్రం ఎవరిని ఒక్కరిని కూడా రానివ్వలేదు. వచ్చిన వారు అక్కడ బాధలను తెలియజేస్తారనీ, సభలో గందరగోళం చేస్తారని, అన్యాయంగా భూములు లాక్కున్నారని చెప్తారని వారిని రానివ్వలేదు. టెంపరరీ ఉద్యోగస్తులు కూడా అక్కడకు వస్తే వాళ్ళని కూడా తిరిగి వెనక్కి పంపిస్తున్నారు. నైట్ షిఫ్ట్ వాళ్ళని అక్కడే ఉంచేశారు. డే షిఫ్ట్ వాళ్ళని లోపలికి రానివ్వలేదు, ఎంతో అన్యాయం చేస్తున్నారు. వాళ్ళు చెప్పేది కూడా మేము ఎంతో అన్యాయం అయిపోయాం ఈ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల అనీ, రాక్షస పాలనకు ఇదొక ఉదాహరణ అని అన్నారు. జగన్ రెడ్డి హెలికాప్టర్లో వస్తారు జగన్మోహన్ రెడ్డి గారు ఎవరికి కనపడకుండా వెనక్కి వచ్చేస్తారు, బారికేట్లు కట్టేస్తారు, పరదాలు కట్టేస్తారు. ఇలా కట్టుకొని తిరిగే ముఖ్యమంత్రిని ఇంతవరకు ప్రజలు ఎప్పుడూ చూడలేదు. అంత దౌర్జన్యంగా అంత దారుణంగా ఈ పరిపాలన అందిస్తున్నారు.. పవర్ ప్లాంట్ ను ఆదానీ అంకితం చేస్తూ జాతికి అంకితం అంటున్నారు. మీరు నిజంగా అంకితం చేయాలనుకుంటే మీ సాక్షి పేపర్ ని అంకితం చేసుకోండి, భారతి సిమెంట్ ని ఆకితం చేసుకోండి లేదంటే మీరు సంపాదించుకున్న కోట్ల రూపాయలు జాతికి అంకితం చేసుకోండి. నెల్లూరు ప్రజలు ఎంతో కష్టపడి కాయ కష్టం చేసుకుంటూ పవర్ ప్లాంట్ లో చేసుకుంటుంటే వారి భూమిని లాక్కొని వాళ్ళ ఉద్యోగాలు ఇవ్వకుండా ఈరోజు ఆ పవర్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తున్నారు. మేము జనసేన పార్టీ తరఫున మొదట్లో కూడా చెప్పాము, దీనికి వ్యతిరేకమని.జగన్మోహన్ రెడ్డి గారు దీన్ని వెనక్కి తీసుకోవాలని కోరుకుంటున్నాను. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి కి మాత్రం ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్పాలి అని చెప్పి తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సుజయ్ బాబు, నగర ప్రధాన కార్యదర్శి వరకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కలువాయి సుధీర్, ఇతర 51కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అరకులో " జనసేన మాటలు జనంలోకి " కార్యక్రమం

**అరకు ( జనస్వరం )** : అరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో గల కొత్త బల్లు గూడ పంచాయతీ కొర్రగూడ గ్రామాల్లో జనసేన మాటలు జనంలోకి తీసుకెళ్లే భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా ( మాజీ ఎంపిటిసి ) మాదల శ్రీరాములు, జనసేన మండల అధ్యక్షులు అల్లంగి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో సందర్శించారు. ముందుగా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన చిన్నారి తల్లితండ్రులకు పరామర్శించారు. అనంతరం జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు ఇంటింటికి వెళ్లి జనంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆయా గ్రామంలో రోడ్డు సమస్య ఇబ్బంది కరంగా ఉందని, వైఎస్ఆర్ ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇస్తామని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, నేటి వరకు ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నట్లు జనసేన బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ తక్షణమే గిరిజనుల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించాలని, గిరిజన కుటుంబాలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల పట్ల ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజనులకు కనీస మౌలిక సదుపాయం కల్పించగలరని, ఈ సందర్భంగా గిరిజనులు తరపున జనసేన పార్టీ ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని చెప్పారు.

# పేదలకు నిత్యావసర సరుకులు అందించిన జనసేన నాయకులు



**విజయనగరం ( జనస్వరం )** : జామి మండలం అగ్రహారం గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. పార్టీ నాయకులు పి.వి. ఆర్.వర్మ గారి సహకారంతో ఈ సరుకులను అందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ , చోడవరం నియోజకవర్గ నాయకులు సిరపరపు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# బీసీలను నిలువునా మోసం చేసిన జగన్ ప్రభుత్వం

**– బీసీల ఆత్మగౌరవ సభ కాదు.. బీసీల వంచన సభగా పేరు పెట్టుకోండి**
**– బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినందుకా సన్మానాలు**
**– ఆర్ కృష్ణయ్య బీసీల దళపతి కాదు... దళారి ?**
**– స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు మంగళం పాడింది వైసీపీ**
**– నామినేటెడ్ పదవుల్లోనూ అన్యాయం**
**– త్వరలోనే బీసీ గర్జన సభ నిర్వహిస్తాం**
**– జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్**



**విజయవాడ, (జనస్వరం)** : బీసీలకు అమలు చేయాల్సిన సబ్ ప్లాన్ ను అమలు చేయకుండా, 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం బీసీలను మభ్యపెట్టేందుకే వైసీపీ బీసీ ఆత్మగౌరవ సభ పేరుతో కొత్త నాటకాలు మొదలుపెట్టిందని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ చెప్పారు. విజయవాడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ''కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం తప్ప బీసీ సంక్షేమ సంఘం నాయకుడు, వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య బీసీలకు జరుగుతున్న అన్యాయం మీద స్పందించడం లేదన్నారు. తెలంగాణలో ఏపీకి చెందిన 15 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించారు. ఏపీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ ను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 18వేల మంది బీసీలు స్థానిక సంస్థల పదవులకు దూరమయ్యారు. దీనిపై కనీసం బీసీల పక్షపాతి అని చెప్పుకునే కృష్ణయ్య న్యాయ పోరాటం కూడా చేయలేదని, ఆర్.కృష్ణయ్య సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కేసీఆర్ దత్తపుత్రుడు జగన్ డైరక్షన్లోనే తాకట్టు పెట్టారు. బీసీల రాజ్యాధికారాన్ని, వారి ఆత్మగౌరవాన్ని పదేపదే అణగదొక్కాలని చూస్తున్న జగన్ ఏ సాధించారని బీసీ ఆత్మగౌరవ సభలు నిర్వహిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాలరాస్తున్న బీసీల ద్రోహి జగన్ అని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన కృష్ణయ్య కేవలం తన రాజ్యసభ సీటు కోసం బీసీ కులాలను గంపగుత్తగా తాకట్టు పెట్టారని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం అసలు లక్ష్యం పక్కదారి పట్టించి, వ్యక్తిగత ప్రయోజనం కోసమే ఆర్.కృష్ణయ్య పని చేస్తున్నారని తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు కాపాడలేని వ్యక్తులు జాతీయ స్థాయిలో బీసీల హక్కుల కోసం పోరాడతామని కపట మాటలు చెప్పడం మానుకోవాలన్నారు. బీసీలను ఎంత కాలం మభ్యపెడతారు..? మీ పబ్బం గడుపుకుంటారు..? ఆర్.కృష్ణయ్య గారు చేస్తున్న కుటిల ప్రయత్నాలను బీసీలంతా గమనించాలని కోరారు. బీసీలకు ఏ చేశారని ఇప్పుడు ప్రజాప్రతినిధులకు సన్మానాలు చేస్తారు..?

**- బీసీలను సామాజిక మోసం చేశారు:**

జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు జరిగింది సామాజిక న్యాయం కాదు.. కేవలం సామాజిక మోసం మాత్రమే. బీసీల సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్లను వివిధ పథకాలను మళ్లించి, జగన్ ప్రభుత్వం బీసీలను సవతి తల్లి ప్రేమను కురిపిస్తోంది. దీనికి బీసీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదు. నామినెటెడ్ పోస్టుల్లో జగన్ ప్రభుత్వం కేవలం 5 శాతం మాత్రమే బీసీలకు ఇచ్చిందనే విషయం ఈ ప్రజాప్రతినిధులకు తెలియదా..? టీటీడీ బోర్డులో 36 మంది సభ్యులుంటే కేవలం బీసీలకు ఇచ్చింది 3 పదవులు మాత్రమే. విశ్వవిద్యాలయాలకు 16 మంది వైస్ ఛాన్సలర్ పోస్టులుంటే, ఒక్కటి మాత్రమే బీసీలకు ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారులు 30 మందికి పైగా ఉంటే, బీసీలకు ఇచ్చింది ఒక్క పదవే. గతంలో 14 బీసీ కార్పొరేషన్లు ఉంటే, వాటిని జగన్ ప్రభుత్వం 56కు పెంచింది. అయితే వీటి ద్వారా కనీసం రూపాయి రుణాలు ఎవరికీ ఇచ్చిన దాఖలాలు లేవు. 139 బీసీల కులాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది. చేతి వృత్తులు, కుల వృత్తులను నిర్వీర్యం చేసేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. బీసీల ముసుగు వేసుకొని, అగ్రకులాలకు ఊడిగం చేసినందుకు బీసీలకు సన్మానం చేస్తున్నారా అనేది సమాధానం చెప్పాలి.

**- బీసీలకు ఏదీ విదేశీ విద్య, ఏదీ పెళ్లి కానుక..?**

జగన్ ప్రభుత్వం వచ్చాక విదేశీ విద్య పథకానికి వెళ్లిన బీసీలు ఎందరు..? ప్రభుత్వం నుంచి సాయం పొంది ఉన్నత చదువులు అభ్యసించన వారెవరు అన్నది ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అలాగే పెళ్లి కానుక పథకాన్ని ఆపేశారు. బీసీల్లో పేద వర్గాలే అధికం. వారిక పెళ్లి సమయంలో ఆర్థిక దన్నుగా ఉండే పెళ్లికానుక నిలిపివేయడం వల్ల ఎందరో బీసీలు ఇబ్బందులు పడ్డారు. బీసీలకు ఆధునిక పనిముట్టన ఇచ్చే ఆదరణ పథకం ఎత్తివేసినా బీసీ నాయకులు కనీసం అడగలేదు. చేనేతలకు కేటాయించిన బడ్జెట్ ను జీవో నంబరు 65 ద్వారా ఈ ప్రభుత్వం నవరత్నాలకు మళ్లించింది. మత్స్యకార అభ్యున్నతిని కాలరాసే జీవో నంబరు 215తో వారిని తూట్లు పొడవాలని చూస్తోంది. బీసీలంటే బ్యాక్ బోన్ క్లాస్ అంటూ మాటల్లో చెబుతూ... చేతల్లో మాత్రం బీసీల వెన్ను విరిస్తున్న జగన్ ప్రభుత్వానికి బీసీ సంఘాల నాయకులు వంత పాడటం బీసీలను కచ్చితంగా ద్రోహం చేసినట్లే అవుతుంది. బీసీల కోసం చేసిన ఉద్యమాలు తాకట్టు పెట్టే హక్కు ఆర్. కృష్ణయ్య లాంటి నాయకులకు లేదు. బీసీలను నిలువుగా ముంచే ఇలాంటి వారు కచ్చితంగా బీసీ వర్గాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. బీసీల హక్కుల కోసం, వారికి రాజ్యాధికారం ఇచ్చేందుకు నిజాయతీగా పనిచేసే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అంతా అండగా నిలబడాలన్నారు. జగన్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న మోసాలను తెలిపేందుకు అతి త్వరలోనే బీసీ గర్జన సభ నిర్వహిస్తాం. దానికి పవన్ కళ్యాణ్ ని ఆహ్వానిస్తామన్నారు. రాష్ట్రంలోని బీసీ నాయకుల్ని కలుపుకొని బీసీల కోసం బలమైన పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు జరిగిన న్యాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి'' అని డిమాండు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బొట్ట సాయి, నగేష్, పొట్నూరి శ్రీను, రాకేష్ గౌడ్, డీ.దుర్గ భవాని, వీ.వెంకటేష్, మద్దెల కనకారావు, రాజు, సబిన్కర్ నరేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం, ఆదుకున్న జనసేన నాయకులు



**ఆచంట ( జనస్వరం )** : ఆచంట నియోజకవర్గం, కరుగోరుమిల్లి గ్రామం ముత్యాలవారి పాలెం కాలనిలో కుక్కల శ్రీనివాస్ రాజు గారి తాటాకు ఇల్లు గత మూడురోజులు క్రితం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తి దగ్ధంమైంది. జనసేనపార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబానికి 25 కేజీలు బియ్యం, నిత్యావసర కిరాణా సరుకులు, కూరగాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేనపార్టీ ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్ మాట్లాడుతూ ముమ్మందు మీ కుటుంబానికి మరింత ఆర్థిక సహాయం అందిచ్చేలా జనసేనపార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, కుక్కల శ్రీనివాస్ రాజు కుటుంబం విద్యుత్ సార్ట్ సక్యూర్ట్ వల్ల తీవ్రంగా నష్ట పోయారని కాబట్టి రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని పిలుపిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, ఏడిద బాలు మొదలగువారు పాల్గొన్నారు.

---

## ఎచ్చర్ల నియోజకవర్గంలో జనసేనపార్టీలోకి కాంతి శ్రీ ఆధ్వర్యంలో చేరికలు



**ఎచ్చెర్ల ( జనస్వరం )** : లావేరు మండలం కొత్తకోట పంచాయతీ.. YSRCP MPP (మండల ప్రెసిడెంట్) సొంత పంచాయితీలో దళిత కుటుంబాలకు చెందిన 40 మంది వ్యక్తులు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి కాంతి శ్రీ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరికతో ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ గారి అధ్వర్యంలో జనసేన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలరాం , లావేరు మండల నాయకులు కాకర్ల బాబాజీ, బార్నల దుర్గారావు, రాజరమేష్, శేషగిరి నాయుడు, సత్య, సంజయ్, పవన్ కళ్యాణ్, నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

---

## షాదీ తోఫాపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని గుంటూరు జనసేన నాయకులు డిమాండ్




**గుంటూరు, (జనస్వరం)** : షాదీ తోఫా పై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, మైనార్టీ నాయకులు షేక్ నాయబ్ కమల్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు ఇచ్చే షాదీ తోఫాపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా షాది తోఫాను పెళ్లి రోజునే ఆ కుటుంబాలకు అందజేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే షాదీ తోఫా గత ప్రభుత్వంలో 50 వేలు ఇస్తే.. మా ప్రభుత్వం వచ్చాక రూ.లక్ష ఇస్తామని ప్రచార ఆర్భాటాలకు పోయిందని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడు ఏళ్లు గడుస్తున్న ముస్లింలకు ఇచ్చే షాది తోఫా ఇప్పటిదాకా ఇవ్వకుండా.. ఇప్పుడేమో కొత్తగా ఆంక్షలు పెట్టి అది కూడా పెళ్లైన సంవత్సరం లోపు ఇస్తామని, కొత్తగా ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. తక్షణమే ఆంక్షలను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ వెంకట మారుతీరావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జేఎస్ఆర్), ఎంటీఎంసీ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ సుభాని, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గం నాయకులు చిట్టెం అవినాష్, సీనియర్ నాయకులు నారాయణ, నూతక్కి గ్రామ నాయకులు షేక్ నాగుల్ షరీఫ్, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, జనసేన నాయకులు పెద్దినేని వేణు, బేతపూడి గ్రామ నాయకులు వాసా శివన్నారాయణ, మంగళగిరి పట్టణ జనసేన నాయకులు షఫీ, సాలెహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లి ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం చేపట్టాలి



**వెదురుకుప్పం, (జనస్వరం)** : వెదురు కుప్పం మండలం పచ్చికాపల్లం పంచాయతీ ఎర్రగుంటపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉన్నదని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు. పాఠశాలను సందర్శించి శిథిలావస్థల్లో ఉన్న పాఠశాలకు మహర్దశను తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉన్నదని, నాడు నేడు కింద నూతన భవన నిర్మాణం మంజూరు చేసి వీలైనంత తొందరగా నిర్మాణ పనులు చేపట్టాలని తెలియజేశారు. నాడు నేడు కార్యక్రమంలో దశలవారీగా చేసేటువంటి మంజూరులో మొదటి ప్రాధాన్యత కింద ఎర్రగుంటపల్లి పాఠశాలను గుర్తించకపోవడం ఆశ్చర్యంగా ఉందని, గుర్తించేటప్పుడు ప్రతి పాఠశాలను ఫిజికల్ వెరిఫికేషన్ చేసి మంజూరు చేసి ఉంటే బాగుండేదని, ఎక్కడో ఏసి రూముల్లో కూర్చొని ప్రాధాన్యత క్రమంలో ఈ విధమైన పాఠశాలను గుర్తించకపోవడాన్ని తప్పు పట్టారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటికీ శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు ఇప్పటికైనా న్యాయం చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలకు తొందరగా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేయకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కొత్తగామండల విద్యాశాఖ అధికారి నియమించాలని, వచ్చే అధికారి సమర్థత కలిగినటువంటి అధికారిగా ఉండాలని, అసమర్థులను నియమించకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కిషోర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, రాఘవ గ్రామ పెద్దలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరియైన సదుపాయాలు కల్పించాలి : రామ శ్రీనివాసులు

**రాజంపేట, (జనస్వరం)** : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండల పరిధిలో మడితాడు గ్రామ పంచాయతీలో గల గుట్టకింద రాచపల్లిలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జనసేన నాయకులు రామ శ్రీనివాస్ సందర్శించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 430 సంఖ్యలో ఉండగా ఆ స్కూలులో మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన వంటలను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేసి అనంతరం వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో త్రాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం, పాలకులు వెంటనే యుద్ధప్రాతిపదికన త్రాగు నీరు కొరతను పరిగణలోకి తీసుకుని తక్షణ నిధులు మంజూరు చేసి త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని అలానే స్కూల్ కు వెనుక వైపు పురాతనమైన ప్రహరీ గోడ అధ్వానంగా ఉండడం గుర్తించి భద్రత కల్పించాలని సంబంధిత శాఖ అధికారులు స్కూల్ లో ఉండే సమస్యల మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వం, పాలకులు, అధికారులు ద్వారా విచారణ జరిపి వెంటనే అక్కడి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని జనసేనపార్టీ తరపున రామ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీసీ లీడర్ గంతల చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వెల్లంపల్లి శ్రీనివాసరావు సత్తా ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, వ్యాపారస్తులు దగ్గర దండుకోవడమే



– బీసీలను నగరాలను అవమానిస్తే చూస్తూ ఊరుకోం
– వెల్లంపల్లి శ్రీనివాసరావు & కో బ్యాచ్ నీ నడిరోడ్డు మీద నుంచో పెడతాం.
– జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్

**విజయవాడ, (జనస్వరం)** : వెల్లంపల్లి శ్రీనివాసరావు సత్తా ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, దమ్ము వ్యాపారస్తులు దగ్గర దండుకోవడం.. అని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ అన్నారు. తన కార్యాలయంలో నుంచి శనివారం విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస సత్తా ప్రభుత్వ భూమి కబ్జా చేసి వెల్లంపల్లి ఫౌండేషన్ పేరు పెట్టుకోవడమా అని అన్నారు. దమ్మంటే వ్యాపారస్తులు దగ్గర నుంచి అక్రమంగా దండుకోడమా అని, పవన్ కళ్యాణ్ పశ్చిమలో సమీక్షలు నిర్వహిస్తారంటే వెల్లంపల్లి శ్రీనుకు ఉలుకు ఎందుకని, సమీక్షలు పశ్చిమ నియోజకవర్గం నుంచి నిర్వహించడం అంటే నగరాలు బీసీ సామాజిక వర్గానికి చెందిన నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ నుంచి మొదలు పెట్టడం అంటే బీసీలకు నగరాలకు ఎంతో గౌరవం ఇస్తున్నట్టు అని, మరొకసారి బీసీలు గురించి, నగరాలు గురించి తక్కువ చేసి మాట్లాడితే ఊరుకోమని, వెల్లంపల్లి శ్రీనివాస్ కి బీసీ లంటే చిన్న చూపని తేలిపోయిందని, వెల్లంపల్లి శ్రీనివాసరావుని ఓడించడానికి నేను చాలని, రాబోయే ఎన్నికలలో సీటు ఇస్తారో లేదో అనే భయంతోనే పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జగన్ మెప్పు పొందేందుకే ఈ ప్రయత్నాలని, వెల్లంపల్లి శ్రీనివాస్ అవినీతిని బట్టబయలు చేసి మంత్రి పదవి నుంచి తొలగించడంలో సఫలీకృతం అయ్యామని, వెల్లంపల్లి శ్రీనివాస్ తన కో బ్యాచ్ అడ్డం పెట్టుకుని కార్తీక వన సమారాధన పేరుతో వ్యాపారస్తులు బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని, వారి సామాజిక వర్గాస్తుల్ని వద్ద దందాలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో వెల్లంపల్లి అండ్ కో బ్యాచ్ ని నడిరోడ్డు మీదకు తీసుకొస్తామని, కోకో బ్యాచ్ నీ బట్టలు ఊడదీసి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని, వ్యాపారస్తులలో తిరుగుబాటు మొదలైందని వారందరినీ వెంటబెట్టుకొని రాబోయే కాలంలో తగిన రీతిలో వెల్లంపల్లికి కోకో బ్యాచ్ కి బుద్ధి చెబుతానని హెచ్చరించారు.

## అగ్నిప్రమాదంలో సర్వసం కోల్పోయిన బాధితులకు నిత్యావసర సరుకులు



**విజయవాడ ( జనస్వరం )** : వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత నష్టపోయిన నిరుపేద బాధితులను ప్రభుత్వం ఆదుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆరోపించారు. 19వ డివిజన్ లో అగ్నిప్రమాదం జరిగి సర్వసం కోల్పోయిన బాధితులకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన 17 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి జనసేన తరుపున గ్యాస్ పోయ్యిలను అందించామని స్పష్టం చేశారు. పేదలు ఉండే ఫకీరు గూడెం ప్రాంతంలో అగ్నిప్రమాదం జరగడం బాధాకరమని తెలిపారు. సుమారు 17 ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, కట్టుబట్టలతో వారు నిరాశ్రయులయ్యారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రాయదుర్గం నియోజకవర్గంలో పలువురు నాయకులు జనసేన పార్టీలోకి చేరిక



**రాయదుర్గం, (జనస్వరం)** : అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జి మంజునాథ్ గౌడ ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలంలోని కలుహోల గ్రామం, బల్లెనగుడ్డం గ్రామాలలో ఇతరపార్టీ నాయకులూ జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. వారందరికీ జనసేనపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ ఆశయాలు, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరామన్నారు. అలాగే మంజునాథ్ మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో జనసేనపార్టీని గెలిపించి, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ మండలం అధ్యక్షులు శివరాజ్ ఉప అధ్యక్షులు సికిందర్ బాషా, ప్రధాన కార్యదర్శి రమేష్, సుధా, రాయదుర్గం అధ్యక్షులు హర్షవర్ధన్, గుమ్మగట్ట మండల అధ్యక్షులు తిప్పేరుద్ర, జిల్లా సంయుక్తకార్యదర్శి సారంగం మరేష్, రంజిత్ కుమార్, తిప్పేష్, విజయ్, రాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి : జనసేన నాయకులు



**అరకు, (జనస్వరం)** : అరకు నియోజకవర్గము అరకు వేలి మండలం పెద్దలబ్బుడు పంచాయతీ పరిధిలో గల గరడగూడ గ్రామంలో జనసేనపార్టీ నాయకులు సాయిబాబా దురియా, అల్లంగి రామకృష్ణ, కొర్ర బంగారాజు ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాల్లో ఏడు గంటల సమయంలో సందర్శించి, ముందుగాను గ్రామ ప్రజలతో సమావేశమై సమస్య పట్ల చర్చించారు. గ్రామంలో హౌసింగ్ బిల్లులు బాధితులకు నేటి వరకు గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్టీఆర్ గృహానికి చెల్లించలేదని గిరిజనులు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇళ్ల పట్టాలిచ్చి ఇల్లు నిర్మించేవ్వకుండా చేతులు దులుపుకున్నారని తెలిపారు. దీనికి స్పందించిన జనసేనపార్టీ నాయకులు సాయిబాబా మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని ఈ సందర్భంగా జనసేనపార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో గిరిజనులతో పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.